ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ముందస్తు నిర్బంధాలు - ఆంధ్ర ప్రదేశ్ ముందస్తు నిర్బంధం, దొంగ సారా వ్యాపారులు, బందిపోట్లు, మత్తు మందుల నేరస్తులు, గూండాలు, వ్యభిచార నేరస్తులు, భూ ఆక్రమణదారుల ప్రమాదకర కార్యకలాపాల నిర్వహణ చట్టం, 1986 (చట్టం సంఖ్య 1, 1986) శ్రీ **నాసరి వెంకటేశ్వర్లు , అహోబిలం గ్రామము, ఆళ్లగడ్డ మండలం , కర్నూల్ జిల్లా వారి** పై కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ , కర్నూల్ జిల్లా వారు విధించిన ముందస్తు నిర్బంధ ఉత్తర్వులను రద్దు చేయమని అతని భార్య శ్రీమతి నాసరి వీరమ్మ చేసుకున్న విజ్ఞాపన - తిరస్కృతి - ఉత్తరువులు - జారీ.

సాధారణ పరిపాలన (ఎస్.సి. I) శాఖ

జి.ఓ. ఆర్. టి. సంఖ్య.106 తేది 11 -01-2019

ఈ క్రింది వాటిని చదవండి:-

1) కర్నూల్ జిల్లా కలెక్టరు గారి ప్రొసీడింగ్స్ No. C1/954/M/2018, తేది 28.11.2018.
2) శ్రీ నాసరి వెంకటేశ్వర్లు గారి భార్య శ్రీమతి నాసరి వీరమ్మ గారి విజ్ఞాపన, తేది 04.12.2018.
3) జి.ఓ. ఆర్.టి. సంఖ్య 2557, సాధారణ పరిపాలన (ఎస్.సి.I) శాఖ, తేది 06.12.2018.
4) మెమో సంఖ్య GAD01-LOOACTS(PDAA)/22/2018-SC.I-02, సాధారణ పరిపాలన (ఎస్.సి. I) శాఖ, తేది 11.12.2018.
5) జి.ఓ. ఆర్.టి. సంఖ్య 18, సాధారణ పరిపాలన (ఎస్.సి.I) శాఖ, తేది 02.01.2019.
6) కర్నూల్ జిల్లా కలెక్టరు గారి లేఖ సంఖ్య Rc.C1/952/M/2018, Dt:02.01.2019.

****

ఉత్తరువు:

పై ఒకటవ నిర్దేశంలో, శ్రీ నాసరి వెంకటేశ్వర్లు , **అహోబిలం గ్రామము, ఆళ్లగడ్డ మండలం , కర్నూల్ జిల్లా** వారు శరీర మరియు ఇతర క్రూరమైన మరియు హీనమయిన క్రిమినల్ నేరాలకు పాల్పడిన ఒక ప్రమాదకరమయిన నేరస్తుడు అయి ఉన్నాడు అని తెలియవచ్చినందున, అతనికి వ్యతిరేకంగా కర్నూల్ జిల్లా కలెక్టరు వారు , ఆంధ్ర ప్రదేశ్ ముందస్తు నిర్బంధం, దొంగ సారా వ్యాపారులు, బందిపోట్లు, మత్తు మందుల నేరస్తులు, గూండాలు, వ్యభిచార నేరస్తులు, భూ ఆక్రమణదారుల ప్రమాదకర కార్యకలాపాల నిర్వహణ చట్టం, 1986 (చట్టం సంఖ్య 1, 1986) లోని సెక్షను 3(1) & (2) r/w సెక్షను 2(g) క్రింద ముందస్తు నిర్బంధ ఉత్తరువులను జారీచేసినారు. సదరు చట్టంలో నిర్దేశించిన విధివిధానాలను పాటించిన మీదట, సదరు ముందస్తు నిర్బంధ ఉత్తరువును ఆమోదిస్తూ మరియు ఖాయపరుస్తూ పై మూడు మరియు ఐదవ నిర్దేశాలలో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినది.

2. పై రెండవ నిర్దేశంలో, తన భర్తపై కర్నూల్ జిల్లా కలెక్టరు జారీచేసిన ముందస్తు నిర్బంధ ఉత్తరువును రద్దుచేయవలసిందిగా డిటెన్యూ భార్య శ్రీమతి నాసరి వీరమ్మ ప్రభుత్వానికి విజ్ఞాపన సమర్పించారు.

(త్రిప్పి చూడుము)

3. సదరు విజ్ఞాపనలో డిటెన్యూ భార్య లేవనెత్తిన అన్ని అంశాలపై సమగ్ర నివేదిక పంపవలసినదిగా పై నాల్గవ నిర్దేశంలో కర్నూల్ జిల్లా కలెక్టరును కోరడమైనది.

4. పై ఆరవ నిర్దేశంలోని తన లేఖలో, డిటెన్యూ భార్య లేవనెత్తిన అంశాలు నిజం కావని, సదరు డిటెన్యూ పేరుమోసిన ఒక ప్రమాదకరమయిన నేరస్తుడు అయినందున అతనిపై, ముందస్తు నిర్బంధ ఉత్తరువులో పేర్కొన్న పంతొమ్మిది (19) కేసులు నమోదై ఉన్నాయని, ఆ కారణంగా, శ్రీమతి నాసరి వీరమ్మ గారి విజ్ఞాపన పరిశీలనార్హమైనది కాదని కావున దానిని తిరస్కరించవలసినదని, కర్నూల్ జిల్లా కలెక్టరు కోరినారు.

5. కర్నూల్ కలెక్టరు నివేదికను పరిశీలించిన మీదట, శ్రీమతి నాసరి వీరమ్మ గారి విజ్ఞాపనను ప్రభుత్వం తిరస్కరించింది.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరు మీద జారీ చేయడమయినది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి:

శ్రీమతి నాసరి వీరమ్మ, W/o శ్రీ **నాసరి వెంకటేశ్వర్లు ,** R/o 2-105-B, S.T.Colony, **అహోబిలం గ్రామము, ఆళ్లగడ్డ మండలం , కర్నూల్ జిల్లా** .

కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్, కర్నూల్ .

దీని ప్రతి

పోలీసు సూపరింటెండెంట్, కర్నూల్..

అడ్వకేట్ జనరల్ వారి కార్యాలయంలోని ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది, హై కోర్ట్ భవనాలు, హైదరాబాద్.

//ఉత్తర్వుల మేరకు జారి చేయడమయినది //

విభాగాధికారి (ఎస్.సి)